# ★ అపరిచిత ★

ఉదయం ఎనిమిది గంటలయింది. వేసవి కావటం వల్ల ఎండ అప్పుడే తీక్షణంగా ఉంది. ఆసుపత్రి అంతా రద్దీగా ఉంది. పేషంట్లు, విజిటర్లు, డాక్టర్లు, నర్సులు, ఇతర పనివారు. అంతా ఒకరి ధ్యాసే లేనట్లు ఎవరి పనిమీద వారు విస విసా నడచిపోతున్నారు. అడ్మినిస్ట్రేషను బ్లాకునుంచి వచ్చిన శర్మ, రావు, రాజేంద్రప్రసాద్ వార్డు వైపు నడవసాగారు.

"అదేయి శర్మా! గమనించితివి గదరా ఆ గజగమన నడనాడ వింటివు" అన్నాడు రావు నాటక ఫక్కీలో. అసలు రావుకు ఆడవాళ్ళంటే ఓ విధమైన వ్యామోహం, కుతూహలమూను.

"ఎవర్రా?" అన్నాడు విసుగ్గా శర్మ.

"ఆమెరా! రెడ్ బ్లౌజు, బ్లూ శారీ"

శర్మ ఆమెవైపు దృష్టి సారించాడు. ఆమె వీరి వైపే వస్తోంది. ఎక్కడో చూచినట్టుంది అని శర్మ ఆమెను కొంచెం దీక్షగా పరికించాడు. ఇంతలో ఆమే పలకరించింది:

"ఓహో శర్మగారా! కులాసానా?"

"ఆ! ఆ! కులాసానే. మీరు క్షేమంగా ఉన్నారా? ఏం యిలా ఆసుపత్రివేపు వచ్చారు?" అన్నాడు శర్మ. రావు ఆశ్చర్యపోతూ ఆమెను చూస్తూ నిలబడి పోయాడు.

"ఓ స్నేహితురాలు యిక్కడ జాయినయింది. ఆమెను చూదామని వచ్చాను. మీరు?" అందామె.

"అవును. సరిగా అదే పనిమీద నేనూ వచ్చా. నా మిత్రుడు చెయ్యి విరగ్గొట్టుకొని ఆసుపత్రిలో జాయినయాడు. అతన్ని చూదామని నేనూ వచ్చా."

"మరలా కలుద్దాం. వస్తా సెలవు" అని ఆమె తొందరగా నడచి వెళ్ళిపోయింది. రావు ఆమె వెళ్ళిన వైపు చూస్తూ నిలబడ్డాడు. శర్మ ముందుకు పోసాగాడు. వెనకబడిన రావు "శర్మా" అని కేకవేశాడు. శర్మ ఆగాడు.

"శర్మా! ఎవ రా భామిని—ఏమా కథ?"

"రావూ! నలుగురూ తిరిగే చోటయినా నీ పైత్య వికారాలు తగ్గించవరా."

"ఎవ రామె? నీకా దగ్గర బంధువా?"

"కాదు"

"పేరు?"

"తెలీదు?"

"అవివాహితురాలా"

"తెలీదు"

"అదేమిట్రా చెప్పడానికి మహా గొప్పయిష్టంలేకున్నావు ఇష్టం లేకపోతే లేదని చెప్పేయరాదూ?"

"నిజం అదే అంటే ఎవరూ నమ్మరు. అసలామె పరిచయం, అదు నెలల్కితం అనుకోకుండా జరిగింది. ఆ తర్వాత ఆమెను మరలా చూడ్డం యిప్పుడే జరిగింది. ఆ విషయం సాయంత్రం చెపుతాను. నా రూమ్‌కి రా" అన్నాడు శర్మ. తర్వాత మిత్రు లిద్దరూ రాజేంద్రప్రసాద్ వార్డులోకి వెళ్ళారు.

★

శర్మ, రావు డాబామీద కుర్చీలు వేసుకొని కూర్చున్నారు. శర్మ మొదలుపెట్టాడు.

ఆనాడు నేను వాల్తేరుకు వస్తున్నా ఖాజీపేట నుండి. రాత్రి సమయం—కొద్దిగా చినుకు కూడా పడుతోంది. ఆకాశమంతా నల్లని మబ్బులతో నిండి ఉంది. దానికి తగ్గట్టు రైలు కూడా రద్దీగానే ఉంది. పెట్టెలన్నీ వెతికాను. ఎక్కడా ఖాళీ లేదు. అఖరున ఏదీ తోచక పెట్టెలోకి ఎక్కేను. రైలు కదిలింది. పెట్టెలో అంతవరకూ మినుకు మినుకంటున్న ఆ దీపం ఆరిపోయింది. బయట గాఢాంధకారం, లోపల అంతకన్నా చీకటి. సంచీలోని బ్యాటరీ లైటు తీద్దామా అనిపించింది. కాని అగ్గిపెట్టె తీసి పుల్ల వెలిగించాను. ఆ వెలుగులో పెట్టెలో ఎవరున్నారో చూచా. పెట్టె చిన్నది. ఉన్నవి రెండే బెర్తులు.

## శ్రీమతి వారణాశి సూర్యకుమారి

ఓ దానిమీద హోల్డాలు పరచి ఎవరో పడుకున్నారు. ఇంకో దానిమీద ఐదుగురు కూర్చొనే కునికిపాట్లు పడుతున్నారు. ఇక గత్యంతరంలేక నేను క్రిందనే నా చేతి సంచి పడేసి దానిమీద కూర్చొన్నా. రైలు ప్రతిస్టేషనులోనూ ఆగి వెళ్ళుతోంది. నేను కొద్దిగా కునుకు తీస్తూ, మరలా తెలివి తెచ్చుకుంటూ ఎప్పుడు తెల్లవారుతుందా అని కూర్చున్నా. బండి మెల్లగా బెజవాడ చేరింది. ఇద్దరు ప్రయాణీకులు దిగారు కాని మరి ముగ్గురు సిద్ధంగా వచ్చి ఆసీట్లు ఆక్రమించుకున్నారు. నేను మరలా నిలబడే ఉండాల్సి వచ్చింది. స్టేషనులోని బాబ్ లైట్లు వెలుతురు కొద్ది కొద్దిగా కంపార్టుమెంటులో పడుతోంది. హోల్డాలు పై పడుకున్నది ఓ స్త్రీ. ఎంత నిద్రయింగా పడుక్కుంది అనుకున్నా. ఇంతట్లో ఆమె లేచి బద్ధకంగా ఒళ్ళు విరుచుకొని, ఓ సారి కిటికీలోంచి తొంగి చూచి "బెజవాడ" అనుకుంది. కొద్ది కొద్దిగ తెల్ల తెల్ల వారుతూంది. తన బ్యాగులోంచి టూత్ బ్రష్ పేస్టు తీసి తోముకోవడం మొదలుపెట్టింది. ఆమె పక్క ఖాళీ దేమోనని ఆశతో చూశా. కాని అదేమీ లేదు. అంచేత నేను కూడా పళ్ళు తోముకుందామని రైలు దిగి, నేను పళ్ళు తోముకొని, యింత టిఫిన్ తిని కాఫీ తాగి మరలా రైలెక్కాను. నే తిరిగి వచ్చేసరికి ఆమె ముఖం కడుక్కోవడం పూర్తిచేసి తల దువ్వుకొని జడ వేసుకుంది. అద్దంలో చూసుకొని బొట్టు పెట్టుకుంటూంది. తర్వాత ఆ సంచీలో సామగ్రి అంతా సర్దేసి, దుప్పటి దులిపి సరిగా పరచి, మరలా కూర్చుంది. నేను ఏం తోచక తలుపు దగ్గర నిలబడి వచ్చే పొయ్యే జనాన్ని చూస్తూ నిలబడ్డాను.

"క్షమించండి. మీరు శ్రమ అనుకోకపోతే ఈ కూజాతో నీళ్ళు తెచ్చిపెడతారా?" అందామె కూజా పట్టుకొని.

నేను ఆమె చేతిలోని కూజా తీసుకొని, రెండు నిముషాల్లో నీరు నింపుకొని వచ్చాను. ఎలాగా మాట కలసింది కదా అనే ధైర్యంతో ఆమె నడిగాను "మీ హోల్డాలు కొద్దిగా చుట్టితే నేనూ కూర్చుంటా. రాత్రినుంచీ నిలబడే ఉన్నా."

"మీ కభ్యంతరం లేకపోతే ఈ పరుపు మీదే కూర్చోండి. నేను మాత్రం పరుపు చుట్ట దలచుకో లేదు"

నేను ఆ పరుపు మీదే కూర్చున్నా. ఆమె కొద్దిగా జరిగి మా మధ్యను తలగడా పెట్టి వేయానుకుంది.

"చూడండి! యిప్పుడు నేను పరుపు చుట్టానా నాకు కూర్చోడానికైనా జాగా యివ్వక నెత్తేస్కుంటారు. అందుకు నేను మగవాళ్ళ పెట్టె ఎక్కి నిర్భయంగా పక్క పరుచుకొని నిద్రపోతా. పగలయితే దానిమీదే కూర్చుంటా. లేకపోతే రోజల్లా ఈ వెధవ బల్లల మీద ఎవడు కూర్చోగలడు. అస లింతవరకూ పరుపు చుట్టమని ఎవరూ సాహసించి అడుగలేదు. మీ రడి నారు. మిమ్మల్నే పరుపుమీద కూర్చోమన్నా" అందామె. "అవును కాబోసు" అనుకున్నా. రైలు బెజవాడ వదిలింది. పూర్తిగా తెల్లారిపోయింది. ఆమె సంచీలోని బ్రెడ్ తీసుకొని తింది. "పఠ్యాము సప్తపదీన మన్నట్టు" యిద్దరం క్షణంలో మిత్రుల మయాం. "మీరు హైదరాబాద్‌నుంచి వస్తున్నారా?" అనడిగాను.

"అవును. వాల్తేరుదాకా పోతున్నా. మీరూ?"

"నేనూ వాల్తేరు. ఖాజీపేటలో ఎక్కాను."

తర్వాత యిద్దరం ఏవో సంభాషణలలో పడ్డాం. రైలు రెండు స్టేషన్లు దాటింది. సూర్యోదయ మయింది. రైలు పెట్టెలోని ప్రయాణీకులంతా లేచరు. ఆమె సాహిత్యంగురించి, చదువులను గురించి ఏవో మాట్లాడుతూనే ఉంది. నేను అవసరమయినపాటికి జవాబులు చెప్తూ, వింటూ కూర్చున్నా. మమ్మల్నిద్దర్నీ పక్కమీద కూర్చోవటం చూచి తోటి ప్రయాణీకులు ఏదో అనుకో సాగారు. ఏవో కొన్ని గుస గుసలు కూడా అస్పష్టంగా ఆ రైలు రొదలో వినబడ్డాయి. అయితే, ఆమె వేటినీ లక్ష్య పెట్టినట్టు లేదు. ఆమె మాట్లాడుతున్న తలగడా దూరంగా తీసివేసింది. మిగతవారు ఒకరి ముఖాలు ఒకరు చూచుకున్నారు. అయినా, ఒక ఆడది, ఒక మగవాడు జంటగా కన్పిస్తే చాలు— లేనిపోనివన్నీ వూహిస్తారు. మెడలో తాళిబొట్టు లేకపోయినట్లయిన యిక లేచివచ్చిన వనిత అని నిర్ధారణ చేస్తారు. శల్య పరీక్ష కూడా మొదలు పెడతారు. అయితే, ఆమె వీటన్నిటినీ జయించిన రణమొండి, జగమొండిలా కన్పడుతోంది. ఆమె

మాట్లాడటం, ఏవేవో విషయాలు చెప్పడం జరుగుతూనే ఉంది.

రైలు రాజమండ్రి చేరింది. దగ్గర దగ్గర 12 గంటలయింది. ఇద్దరం దిగి రెస్టారెంటువైపు వడచాం. "హోటళ్ళలు చుట్టేయద్దా" అన్నా.

"మీకేం భయంలేదు. అందులో పూటికపుళ్ళ కూడా పోదు. అక్కడ పెద్దలున్నారుగా. ఓ అబల హోటళ్ళకు కాపలా కాయలేరా!" అని నవ్విందామె.

"అసాధ్యులే. మీ సాహసం మెచ్చుకోవాలి."

"లేకపోతే ఈ ప్రజానీకంలో బ్రతకడం కష్టం. ఎవరినో ఒకరిని మిత్రునిగా చేసుకుంటూ. అసలు వారంలో ఎనభై గంటలు రైలులోనే గడుపుతా కదా!"



కూజాను ఆమె చిరునవ్వుతో అందుకొన్నది.

ఇద్దరం పుస్తకాలు చదువుకుంటూ కబుర్లు చెప్పుకుంటూ గడిపాం. 20 గంటలు ప్రయాణం ఎలా చెయ్యడం అనుకున్న నాకు ఆమె సాహచర్యం ఎంతో సంతోషాన్ని కల్గించింది. నాలుగయాక ఆమె ఇంట్లో వున్నట్టే తల దువ్వుకొని, సబ్బుతో ముఖం కడుక్కుంది.

"మీరు కూడా మొహం కడుక్కోండి కొంత అలసట తీరుతుంది" అందామె. ఆమె కూజాతో నీరు పోస్తూంటే మొహం కడుక్కున్నా. రైలు ఓ స్టేషన్లో ఆగాక నేను ఆగి కాఫీ త్రాగివచ్చా. ఆమె మరలా బ్రెడ్ కొంచెం తింది. ఆమెకు కాఫీ అలవాటే లేదట. అంచేత బ్రెడ్ తెచ్చుకుంది తనతో. తర్వాత వాల్తేరు వరకూ ఏవేవో కబుర్లతో గడిపాం. సాయంత్రం ఆరుగంటలయింది. రైలు నెమ్మదిగా వాల్తేరు చేరింది. నేను లేచాను. ఆమె లేచి హోల్డాలు చుట్టి సంచి సర్దింది. ఇద్దరం దిగి స్టేషను బయటకు వచ్చాం.

ఇద్దరం భోజనంచేసి వచ్చాం. ఆమె చెప్పినట్టే అలాగే ఉంది పరుపు చెక్కు చెదరకుండా. ఆమె మాత్రం మరువకుండా పలకరించండేం" అందామె నావైపు చూచి విజయగర్వంతో నవ్వింది. తర్వాత రిక్షా ఎక్కుతూ. "వస్తా—శెలవు—ఎప్పుడైనా, ఎక్కడైనా కలిస్తే నేను రిక్షా ఎక్కి డాబాగార్డెన్స్కు పోనీ అన్నా. ఆమె రిక్షా దొండపర్తి రోడ్డుమీదుగా పోయింది. అంతే—ఇదీ కథ" అన్నాడు శర్మ.


"అయితే ఆమె పేరు గానీ, అడ్రసు గానీ ఏవీ తెలీదంటావేం" అన్నాడు మరలా రావు.

"అవును అది నిజమే. ఆమె చెప్పలేదు. నేను అడగలేదు. అసలా అవసరం కలగలేదు."

"నువ్వు వట్టి ఫూల్విలా శర్మా! ఆమెతో 12 గంటలు సేపు ఉన్నావు. ఆమె పేరు, అడ్రసు అడగకుండా ఉన్నావు అంటే నీ స్నేహంతో తెలీటంలేదు" అన్నాడు రావు.

"రావూ ఓ విషయం చెప్తా విను. ఆ రోజు పూరితమైన మనిషి మనసు మంచిదికాదు. మంచో కానీ, చెడ్డకానీ, ఎప్పుడు ఏది చెయ్యాలని ప్రోత్సాహించే చెప్తాలేం. ఆమె నవ్వాడుతో నవ్వుతోంది. ఓ విచిత్రమైన వెన్న తలంపులు తెలియజా

(మిగతా 52 వ పేజీలో)



## రాజా మలయ సింహ

రాజా మలయసింహ చిత్రంలో రంజన్, రాజసులోచన, జానకి, రాజనాల, సూర్యకళ, పద్మనాభన్, హేమలత మొదలైనవారు నటిస్తున్నారు.

ఈ చిత్రాన్ని విక్రమ ప్రొడక్షన్సు వారు నిర్మిస్తున్నారు.

## సింధీ చిత్రం

ఆషా ఆర్ట్సు ప్రొడక్షన్సువారి సింధీ చిత్రం "ఇన్సాన్ కిత్తే ఆ" షూటింగు జరుగుతోంది. ఇదివరకూ మూడు పాటలు రికార్డు చేశారు. ఇందులో ఆశాదేవి, కాన్‌మోహన్, దీపక్, ఆషు, చంద్ర, జాని, బజాజ్, ఘూదో అద్వాని, సుశీల్ నటిస్తున్నారు. మ్యూజిక్ అర్జున్ పాంచనాని; డైరెక్టర్ దీపక్ ఆషు.

## భాయీ బహెన్

వాసీవాకర్, పద్మిని, రెహ్మాన్, నిషి, బేబీనాజ్, డిసీ ఇరానీ, నటిస్తున్న "భాయీబహెన్" చిత్రం దాదాపు పూర్తికావచ్చింది. పిస్పీ ఫిలిమ్సువారీ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.

## ముక్తి

గురుదేవ్ పిక్చర్సువారి ముక్తి చిత్రంలో అనంత కుమార్ కూడా నటిస్తున్నారు. ఇందులో ఇదివరకే నటిస్తున్నవారిలో మోతీలాల్, నలినీ జయవంత్, సులోచన, కృష్ణకుమారి, ఎస్. ఎన్. బెనర్జీ, ఘూదో అద్వానీ, ఇందిరా బన్సాల్ ఉన్నారు.

## రామ భక్త విభీషణ

సి. పుల్లయ్య దర్శకత్వం వహించిన రామభక్త విభీషణ పౌరాణిక చిత్రం విడుదలైంది.

నిరూపారాయ్, షాహూమోడక్, ప్రేమ్ అదీబ్, కృష్ణకుమారి, శాంతా ఆప్టే, బిపిన్ గుప్త నటించారీ చిత్రంలో.

## సాధన

బి. ఆర్. ఫిలిమ్సు వారి సాంఘిక చిత్రం సాధన విడుదలకు సిద్ధంగా ఉన్నట్టు తెలుస్తోంది. వైజయంతిమాల, సునీల్‌దత్, లీలా చిట్నిస్, రాధాకిషెన్, మన్‌మోహన్ కృష్ణ ఇందులో నటించారు. కథ ముఖ్‌రాంశర్మ. పాటలు సహీర్‌లూథియాన్వీ. మ్యూజిక్ ఎన్. దత్తా. డైరెక్టర్—ప్రొడ్యూసర్: బి. ఆర్. చోప్రా.

## రష్యాలో సంపూర్ణ రామాయణం

తమిళ చిత్రం సంపూర్ణ రామాయణం రష్యన్ భాషలోనికి డబ్ చేయబడవచ్చునని తెలుస్తున్నది. రామాయణం రష్యన్ భాషలోనికి ఇదివరకే అనువదించబడింది. ఈ చిత్రం డబ్ చేయబడినప్పుడు భారతీయ కుటుంబ వ్యవస్థను, సంస్కృతిని రష్యనులు

అవగాహన చేసుకోవచ్చు. ఐనా ఈ వార్త ఇంకా ధ్రువపడలేదు.

## సమాజం

తిరుమలా పిక్చర్సువారి సమాజం చిత్రం దాదాపు పూర్తికావచ్చినట్లు తెలుస్తోంది.

అద్దాల నారాయణరావు దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో జగ్గయ్య, రేలంగి, గుమ్మడి, నాగయ్య, సి. ఎస్. ఆర్., ఆర్. నాగేశ్వరరావు, సేకటి, రాజసులోచన, గిరిజ, లక్ష్మి నటిస్తున్నారు. సంగీతం: అశ్వత్థామ, కెమెరా: సి. నాగేశ్వరరావు, నృత్యం: పసుమర్తి కృష్ణమూర్తి.

## భూమండలంనుంచి వచ్చిన మనిషి

అంతర్గ్రహయానాన్ని గురించి కలలు గంటూ రాకెట్ల నిర్మాణానికి పునాది వేసిన సుప్రసిద్ధ రష్యన్ విజ్ఞాన శాస్త్రవేత్త కె. త్సియోల్కోవ్స్కీ జీవితాన్ని చిత్రిస్తూ ఒక చలనచిత్రం తీయబడుతున్నది. "భూమండలం నుంచి వచ్చిన మనిషి" అని ఆ చిత్రం పేరు. మాస్కోకు చెందిన గోర్కీ ఫిలిమ్ స్టుడియో వారిచేత ఈ చిత్రం తీయబడుతున్నది.

దీనికి దర్శకత్వం వహిస్తున్న బి. బునియేవ్ ఇలా అన్నారు:—

'సోవియట్ విజ్ఞాన శాస్త్రవేత్తలూ, ఇంజనీర్లూ కృత్రిమ ఉపగ్రహాన్ని ఎగురవేయడంలో విజయాన్ని సాధించడానికి మార్గాన్ని చూపిన మహత్తర విజ్ఞాన శాస్త్రవేత్త కె. త్సియోల్కోవ్స్కీ జీవితాన్ని మేము చిత్రిస్తున్నాము. ఈ చిత్రములో రోదసీయానం కూడా చూపబడుతుంది."

యు. కొలొస్సోవ్ అనే ప్రముఖ రష్యన్ నటుడు త్సియోల్కోవ్స్కీ పాత్రను వహిస్తాడు.

## అపరిచిత

[7 వ పేజీ తరువాయి]

మిత్రుడిలా మాట్లాడాను. ఆ రోజు గడచిపోయింది. ఇక ఆమె అడ్రసు, పేరూ, మిగతా వివరాలన్నీ తెలుసుకొని తరువాత దేనిపైని అవాకులూ చవాకులూ ఉత్తరాల ద్వారా వ్రాసి ఆమెకు మనస్తాపం కల్గించడం నాకు చేతకాదు. అందమైన అమ్మాయి కనపడే సరికల్లా మగవాడి మనసు వెర్రితలలు వేస్తూంటుంది. ఇవాళ ఆమె అయింది, రేపు నీ చెల్లెలో, భార్యో కావచ్చు. ఆమెకూ వైబరో ఎవరైనా పరిచయమువచ్చు, తర్వాత వాళ్ళ ఉత్తరాలు వ్రాస్తే నీ కెలా ఉంటుందో ఆలోచించు. స్త్రీలు పరిచయం స్త్రీలున్నేహముతోనే అంతమవాలి. అయినా, మనసు మంచిదైతే మనుష్యులు కూడా మంచిగానే కనపడతారు" అన్నాడు శర్మ ధీరంగా.

"క్షమించు శర్మా—నీకు బాధ కల్గించాను."

"నాకు పెద్ద బాధ ఏంలేదు. ఈ పశ్చాత్తాపాన్ని ఆచరణలో కూడా పెడితే సంతోషిస్తా—పద చాలా పొద్దుపోయింది భోజనంచేసి వద్దాం" అని లేచాడు శర్మ. రావు పెద్దగా డజా దిగమింగి శర్మ ననుసరించాడు.★

## జవాబులు

[40 వ పేజీ తరువాయి]

తప్పు. అదేదో 'పవిత్రమైన సోదర ప్రేమ' అని మిమ్మల్ని మీరు వంచించుకోడం మరీ తప్పు.

**బి. పుష్పా పట్నాయక్, సాలూరు**

విమలక్క కూతురికి సుజాత అనే పేరు స్థిరమైపోయిం దంటారా? పేరు మాటకేం గాని, మీరు మీ ఉత్తరాల మీద 'జై ఆంధ్ర' రాసేవ్వడూ పుణ్యం వుంటుంది—నినాదాలు మనసుని సంకుచిత పరుస్తాయి.

**ఎన్. రంగారాణి, పద్మపూర్**

"ఎవరి మాటా వినకుండా నా పుట్టుక్కు నేను స్వతంత్రంగా వుంటాను." — మీ రనుకునేది 'స్వాతంత్ర్యత' కాదు. మొండితనం. తల్లి దండ్రులు చెప్పిన మాట తిరిగే ప్రశ్నించకుండా వినడం నేర్చుకోవాలి. ఎవరంతటి వాళ్ళు వాళ్ళు అయ్యాక— ఆ విషయం వేరు, అంతదాకా వినాలి.

**సి. ఇందిరా శైలం, నిజామాబాద్**

"నాపై ప్రేమగలవారు మీరు ఎంత దూరంలో వున్నారో, అలాగే పత్రికలు నాకు ఎంత ఇష్టమైనా అంత దొరకడం లేదు." — అది మేమనిపించిన నాటి మాట. ఇప్పుడు ఆకాశమంతటా క్రోపాల మేఘాలు కదా!

**ఎన్. కళావతి, టెక్కలి**

ఊళ్ళో చిన్నదైనా మంచి ఇల్లు దొరికింది కదూ! పార్వతీపురంలో మీ అక్క ఎలా వున్నారు? నా పూర్తి యిడ్రెస్ జవాబుల్లో చెప్పాను గా!

**ఎమ్. హేమలత, రాళ్ళపాడు**

"నేను వెతుక్కు వెతుక్కు మీ ఇంటికి వస్తే మీరు లేకపోయినందుకు నాకు విచారమే కాదు కొంత పరాభవము కూడ కలిగింది. ఎందుకంటారా? ఆ రావటం నేను ఒక్కతెనే కాక మా వదినను, నా ఫ్రెండు ఒకావిడను వెంట పెట్టుక వచ్చాను మీకు పరిచయం చేద్దామని. వెతుక్కు రావటం కూడ సామాన్యంగ జరిగిం దంటారా! చాలా పెద్ద కథలెండి.

"మేము ముగ్గురం బయల్దేరి (మంచి ఎండ వేళలో ఎందుకంటారా ఈవెనింగ్ అయితే మీ కెట్లైన సిక్సర్‌కి వెళ్తే?) వన కెప్పుడో పేదంటంలో మీరు చెప్పిన గుర్తుల ప్రకారం, రెండు బస్సులు మారి వచ్చాం. అక్కడినుండి ఏ వీథిలో దూరాలన్నది మిమాంస అయి కూచుండి. సరే ప్రక్క రోడ్డులో జొరబడ్డాము. మా ధైర్యం ఏమిటంటే మాలతి చందూర్ గారి ఇల్లెక్కడంటే, ఎవరన్నా చూపుతారని. అందులో మా ఫ్రెండు అన్నారు కదా, మాలతీ చందూర్ గారి ఇంటి ముందు వారి పేరున బోర్డు ఒకటి కట్టే వుంటుందని. నాకు కొంత అనుమానమైతే కలిగింది.